## నిష్పక్షపాతంగా వార్తలు వ్రాసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి

-వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శివాలయం చైర్మన్, అర్చకులు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

పాత్రికేయులు నిష్పక్షపాతంగా వార్తలు వ్రాసి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే జె.సి నివాసంలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను బలిజ సంఘం అధ్యక్షులు మాసూల్ ప్రసాద్, నాయకులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, దినేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ వార్త దినపత్రిక ఎప్పుడు ప్రజల వైపే ఉంటుందని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తుందన్నారు. అనంతరం ఆయన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన ఆలయమైన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వార్త క్యాలెండర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ అర్చకులు శంకరయ్యశర్మ, రవిశర్మలు ఆవిష్కరించారు. మొదట శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి వద్ద వార్త దినపత్రిక క్యాలెండర్లను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలను అందిస్తున్న వార్త దినపత్రికకు అందులో పని చేస్తున్న పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. మెరుగైన వార్తలు ప్రచురించి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పృథ్వినాథ్‌రెడ్డి



**తాడిపత్రిటౌన్, జనవరి 1 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని జె.సి నివాసంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని బిజెవైఎం సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ పృథ్వినాథ్‌రెడ్డి గజ్జల గురువారం మర్యాపూర్వకంగా కలిశారు. 2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆయన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాల మహానాడు సంఘం నాయకులు



నూతన క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మాల మహానాడు నాయకులు

**అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా పరిషత్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అనంతపురం ఉమ్మడి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు అధ్యర్యంలో 2026 నూతన క్యాలెండరు ఆవిష్కరణ చేసి అదే విదంగా 1818 జనవరి 1 భీమా కోరేగావ్ శౌర్యా విజయ్ దివాస్వేడుకలు నిర్వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, కోసం 500 మంది మహారులు 28,000 మంది పీశ్య సైన్యం ని ఓడించడం జరిగింది. ఇందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ గారు విజయ్ దివాస్ నిర్వహించడం మరియు భారత సైన్యం లో మహర్ రెజ్మెంట్ ఏర్పాటు చేయడం మహారులు పౌరుషనికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శిచీయేడు రాము, జిల్లా మహిళా అధ్యక్షురాలుసాకే శ్రీదేవి, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు పొట్టి పాటి రమేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల రమేష్ బాబు, అనంత నగర అధ్యక్షులు మాల సత్య, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు కర్నాటి విజయ్ కుమార్,జిల్లా కార్యదర్శి మాల మల్లి కార్జున, కుందుర్పి మండలం అధ్యక్షులునరసింహులు, అనంత నగరఉపాధ్యక్షులు సురేంద్ర,నగర ప్రధాన కార్యదర్శి వల్లూరి బాబు, నగర కార్యదర్శిఅనిల్ కుమార్, నగర కోశాధికారిసలవధి జయరాం, మేడపురం నరసింహులు, ఉరుములు తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంత వెంకటరామిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీటీసీ,నాయకులు



అనంత వెంకట రామిరెడ్డికి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త**

అనంత అర్బన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంతవెంకట్రామిరెడ్డి నిఆయననివాసంలో గురువారం ఎంపీటీసీ మహబూబ్,బి, పంచాయతీరాజ్ శాఖ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి,అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రాముడు, కాజా,రామ్మూర్తి అవేట బిసి సెల్ నగర ఉపాధ్యక్షుడు, పరందామ వార్డు నెంబర్ వెంకటేష్ బి సుబ్బారావు మాధవ వినోద్ రామ్మోహన్ రెడ్డి జగన్ రెడ్డి పి మల్లికార్జున ఎస్ ముత్యాలప్పలు,దాదు ఎర్రి నాగప్ప,నారాయణ ఈశ్వరయ్య, అక్కమ్మ, జయమ్మ, షేక్ బార్ ఆరిఫా, నాగమణి, సిమ్మి ఎం ఎస్ ఎస్ సభ్యులు కలిసి ఆయనకు పుష్పగు చ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేమన ఆలయంలో భక్తుల రద్దీ

**గాండ్లపెంట జనవరి 1 ప్రభాతవార్త**

ప్రజాకవి తత్వవేత్త ఆయన జీవ సమాధి పల్లి గ్రామంలో వెలిసిన వేమన ఆలయంలో నూతన సంవత్సర సందర్భంగా వేమన ఆలయంలో భక్తులతో రద్దీగా కిటికీటలాడింది.

## తాడిపత్రి సబ్ డివిజన్‌లో 2025 సంవత్సరంలో 13 శాతం క్రైమ్ రేట్ తగ్గింది

- ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్‌పి, కేక్ కట్ చేస్తున్న ఏఎస్‌పి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

తాడిపత్రి పోలీస్ సబ్‌డివిజన్‌లో 2025 సంవత్సరంలో 13 శాతం క్రైమ్ రేట్ తగ్గిందని ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరం కంటే 2025 సంవత్సరంలో 13 శాతం క్రైమ్ రేట్ తగ్గిందని, బిఎన్ఎస్ యాక్ట్ కేసులు 20 శాతం తగ్గాయని పేర్కొన్నారు. మట్కా, గ్యాంబ్లింగ్, ఇసుక అక్రమ రవాణా తదితర వాటిని పూర్తిగా అదుపులోకి తెచ్చామన్నారు. రోడ్డు ప్రమాదాలు 14 శాతం తగ్గాయన్నారు. చిట్‌ఫండ్, చీటింగ్, ఆన్‌లైన్ గేమింగ్ తదితర వాటిపై అవగాహన కల్పించడం వల్ల ప్రజలు మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడ్డారన్నారు. 2024లో 32.9 శాతం ప్రాపర్టీ రికవరీ ఉందని, 2025లో 38.8 శాతం ప్రాపర్టీ రికవరీ చేశామన్నారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకునేలా కార్యక్రమాలు చేపట్టి విజయవంతమయ్యామన్నారు. ఈ ఏడాది ఏడు హత్యలు మాత్రమే జరిగాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపి శాంతి భద్రతలను అదుపులోకి తీసుకురావడం జరిగిందని ఆయన తెలియజేశారు. అనంతరం రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డితో కలిసి న్యూ ఇయర్ కేకును కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని ఆయన నివాసంలో గురువారం శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ సీపీ కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి,అనంత రూరల్ మండలం కట్ట కింద పల్లి గ్రామ వైఎస్ ఆర్సిపి కార్యకర్తలు పరంధామ రెడ్డి, తోట శివారెడ్డి,యల్లప్ప,నారాయణరెడ్డి, మంగళ రమేష్,కాంతా రెడ్డి,చంద్ర మోహన్ రెడ్డి,అది నారాయణలు కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి నూతనసంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరం వేడుకలు

- భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయాలు



శ్రీబుగ్గరామలింగే శ్వరస్వామిని అలంకరించిన ◄ దృశ్యం
శ్రీరాజరాజేశ్వరిదే వి అమ్మవారిని అలంకరించిన దృశ్యం ►



**తాడిపత్రిఅర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

ఆనందోత్సాహాలతో 2026 నూతన సంవత్సరం వేడుకలను పట్టణంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి 12 గంటలు దాటగానే ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని నూతన వస్త్రాలు ధరించి పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు శ్రీచింతల వేంకటరమణస్వామి, శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు, శ్రీసత్యనారాయణస్వామి, శ్రీకోదండరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయిబాబా, శ్రీవేదమాతగాయత్రిదేవి, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు రుద్రాక్షలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైల్వే గేట్ మరమ్మతు పనులు ప్రారంభం

**యాడికి, జనవరి 1 ప్రభాతవార్త**

యాడికి మండల పరిధిలోని రాయలచెరువు రైల్వే గేటు మరమ్మతు పనులు రైల్వే అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. రైల్వే క్రాసింగ్ గేట్, రాయలచెరువు గేట్ నెంబర్ 171 నిర్వహణ పనుల నిమిత్తం రైల్వే కిలోమీటర్ 390/20-24 డిఎన్/ఎల్ వద్ద ఉన్న రైల్వే క్రాసింగ్ గేట్ నెంబర్ 171కి అత్యవసర మరమ్మతులు రైల్వే సిబ్బంది చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుండి ఈ నెల 6వతేదీ వరకు ఈ పనులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఎల్‌సి గేట్ రోడ్డు ట్రాఫిక్‌ను మూసి వేస్తున్నట్లు ఈ ఐదు రోజులు ట్రాఫిక్‌ను రాయలచెరువు, వేములపాడు, పెద్దపేట బైపాస్ రోడ్డు మీదుగా మళ్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు అందరూ సహకరించాలని తహశీల్దార్ కోరారు.

## టిడిపి - వైసిపి వర్గాల మధ్య ఘర్షణ

**యల్లనూరు, జనవరి 1 ప్రభాతవార్త**

నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా గురువారం యల్లనూరు మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న సమయంలో పాతకక్షల నేపథ్యంలో చిన్న పాటి విబేధాలు తెరపైకి వచ్చాయి. వివరాలు ఇలా ఉన్నాయి. దొడ్లో కుటుంబం, దాసరి కుటుంబం మధ్య పాత కక్షలు ఉన్నాయి. వైసిపికి మద్దతుగా జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి ఆందోళనకు దిగగా టిడిపి, వైసిపి వారు రాళ్లతో, బాటిళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**నంబులపూలకుంట, జనవరి 1 ప్రభాతవార్త**

2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ..నూతన సంవత్సరం 2026కు స్వాగతం పలుకుతూ ఊరు వాడల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో రాత్రి 12:00 గంటలు కాగానే యువత కేరింతలు కొడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ కలియ తిరిగారు. అదే విధంగా 2026 కేక్‌లను ఏర్పాటు చేసి కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ విష్‌యు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరో పక్క మహిళలు నూతన సంవత్సరం పురస్కరించుకుని ఇంటి ముందు కళ్లాపి జల్లి రంగురంగు ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

## వినికిడి పరికరాలు పంపిణీ

**తలుపుల,జనవరి01, ప్రభాతవార్త**



విడికిడి యంత్రాలను అందజేస్తున్న దృశ్యం

మండలంతో పాటు వివిధ ప్రాంతాలలో చెవులు వినపడక బాధపడుతున్న పేద ప్రజలకు రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జీవనజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో వినికిడి పరికరాలు అందజేశారు. ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజంలో చాలామందికి చెవులు వినపడగా ఇంట్లో వారితోనూ మరియు బయట వారితో ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి రెండవ దశనందు 60 మందికి ఉచితంగా వినికిడి పరికరాలు పంపిణీ చేశామని తెలియజేశారు. ఒక్కొక్క మిషిన్ 20000 రూపాయలు అని మొత్తం పరికరాలకు 10 లక్షల రూపాయల ఖర్చయిందని తెలియజేస్తూ. భవిష్యత్తులో చెవి సమస్యలు ఉన్నవారికి పరికరాలు తెచ్చిస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోమియోపతి డాక్టర్ లక్ష్మీనరసయ్య, ట్రస్ట్ శ్రేయోభిలాషి అంజన్ బాబు, ట్రస్టు సభ్యులు బావాజీ, కళ్యాణ్, వెంకీ, శ్రీహరి, దివ్యాంగులు మరియు పాల్గొన్నారు.

## గోనుగుంట్ల కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న గోనుగుంట్ల అభిమానులు

**ముదిగుబ్బ జనవరి 1: ప్రభాతవార్త**

ముదిగుబ్బ పట్టణంలో గోనుగుంట్ల సూర్యనారాయణ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సాదాసీదాగా అయినా హృదయాన్ని తాకేలా నిర్వహించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అభిమానులు కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయ ప్రాంగణం అంతా ఆనందోత్సాహాలతో నిండిపోయింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నూతన సంవత్సరం ప్రతి కుటుం బానికి శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముదిగుబ్బ పట్టణ అభివృద్ధి కోసం గోనుగుంట్ల సూర్యనారాయణ ఎప్పటిలాగే ప్రజలతో కలిసి ముందుకు సాగాలని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, లోకేష్, జయకృష్ణ, సంతోష్, రాఘవా, సత్తి నాగేంద్ర, నాగజన, రామాంజి, బయన్న, లేపాక్షి రెడ్డప్ప, రాముడు, కర్ణ, రామ్మోహన్ మూర్తి, చంద్ర తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.స్నేహభావం, ఐక్యతను చాటేలా జరిగిన ఈ నూతన సంవత్సర వేడుకలు పట్టణ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. నూతన సంవత్సరం ముదిగుబ్బకు మరిన్ని మంచి రోజులు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం సంతోషంగా ముగిసింది.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న తెదేపా నాయకులు

**నల్లచెరువు జనవరి 1, ప్రబాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో తెలుగు యువత అధ్యక్షుడు గుత్త ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ 59వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణా పేల్చి, 28 కేజీల భారీ కేక ను కట్ చేశారు.. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు బ్రేడ్ లు పండ్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాబు సాబ్, నాగరాజు( బేకరి) సతీష్ చౌదరి, కరే రవి శంకర్, కల్లిపల్లి చంద్ర, డివి వేణు, బావాజీ, మహమ్మద్, గిరినాథ్ రెడ్డి, కూటమి నాయకులు జెరిపిటి శంకర , నరేష్, రాంప్రసాద్, ఇంతియాజ్, వర్ల భరత్ కుమార్, గుత్తి చంద్ర, అల్లా బక్స్, డి.వి సురేష్, గురు, పాల్గొన్నారు.

## మక్బూల్ అహ్మద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మొండెం రవి కుమార్ రెడ్డి, మండల వైసిపి నాయకులు



కేక్ కట్ చేస్తున్న మక్బూల్ అహ్మద్,

**నల్లచెరువు, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా నల్లచెరువు మండలం వైయస్ఆర్సీపీ కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంచార్జ్ మక్బూల్ మహమ్మద్ కు పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ కన్వీనర్ రఫీ, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, పో రెడ్డి వెంకట రెడ్డి, కోనపల్లి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ నియోజవర్గ కన్వీనర్ రమణ నాయక్, జిల్లా , పొలం.మాధవరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి సర్పంచ్ యూసుఫ్, మండల బూత్ కమిటీ కన్వీనర్ శ్రీకంఠ రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, బాబా ఖాన్ ,నజీర్, రిటైర్డ్ టెలిఫోన్ రఫీ. జెసిబి సూర్య శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీడీవో, డిప్యూటీలకు శుభాకాంక్షలు తెలిపిన కార్యదర్శులు



మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండల ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడులకు వారి చాంబర్‌లో గురువారం రూరల్ మండలం పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్ రావు, యు. హిదయాతుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, మల్లికార్జున, గోవిందరాజులు, పద్మావతి, హైమావతి, కార్యాలయ సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేశారు.

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ అధికారులు



కలెక్టర్ ఆనంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**అనంతపురంరూరల్ , జనవరి 01 ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కి మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, శ్రీధర్ రావు, పంచాయతీ కార్యదర్శులు యు. హిదయాతుల్లా, సర్దార్ వలి, పవన్ కుమార్, రఘురాం జిల్లా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపి సుఖ సంతోషాలతో విలసిల్లాలని సకాలంలో వర్షాలు కురవాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి శుభాలు జరగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అలాగే ఆయా శాధికారులు ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను అధికమించి సత్ఫలితాలను సాధిస్తూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.కలెక్టర్ ను కలిసిన వారు విద్యార్థులకు అవసరమయ్యే విధంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర సామాగ్రిని జిల్లా కలెక్టర్ కు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు డిపి ఓ నాగరాజు నాయుడు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థికి ఆర్థిక సాయం..

**అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త**



విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి చేతుల మీదుగా విష్ణువర్ధన్ అనే విద్యార్థికి సహాయం అందించారు. శివారు ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ ఎంఎస్సి చదువుతున్న ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయి ఆర్థికఇబ్బందులతో ఉన్న విద్యార్థికి రూ.5 వేల నగదుతో పాటు నూతన దుస్తులు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వటానికి పుస్తకాలు, ఇలా మొత్తం రూ.10 వేల ఖర్చుతో ఇవ్వటమైనది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ అమ్మగారు శ్రీమతి రత్నాదేవి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలతో విద్యార్థికి చేసిన సహాయం మరువ లేనిదన్నారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించి తన కష్టనష్టాలను తెలుసుకొని తన లాంటి విద్యార్థులకు సహాయం చేసే స్థాయికి ఎదగాలన్నారు. ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ఏకాగ్రతతో నిదానముగా వాహనాలు నడపాలని అలాగే రోడ్డుపై వెళ్లి వచ్చే సమయంలోనూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా వాహనాలు నడిపే సమయంలో ఇంటి వద్ద తల్లిదండ్రులు తమ కోసమే ఎదురు చూస్తూ ఉంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. దేవుడు మనకు ఇచ్చిన ఈ జీవితాన్ని సద్వినియోగం చేసుకునేలామలచుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సిండికేట్‌నగర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచన పల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని అనంతరం వారు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సేవా సంఘం రాయలసీమ రీజియన్ అధ్యక్షురాలుగా నాగవేణి



నాగవేణిని సన్మానిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 1, ప్రభాతవార్త**

వాల్మీకి సేవా సంఘం రాయలసీమ రీజియన్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఓడిసి మండలం మిట్టపల్లికి చెందిన యంగ్ అండ్ డైనమిక్ వాల్మీకి నాగవేణిని ఎంపిక చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు క్రిష్ణమూర్తి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్వీఎస్ఎస్‌లో ఉన్న సీనియర్ నాయకులకు పలు కీలక పదువులు అప్పగిస్తూ పదోన్నతులు కల్పించామని, వీరు మరింత బాధ్యతో వాల్మీకుల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు బంగారు క్రిష్ణమూర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నాగవేణితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముద్దల చిన్న నరసింహులు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు ప్రమీల, సత్యసాయి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కదిరి శాంతమ్మకు కీలక పదువులు అప్పగించారు. ఆర్వీఎస్ఎస్‌లో బాధ్యాతయుతమైన పదవులను ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు బంగారు క్రిష్ణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియచేశారు. వాల్మీకి కుల సంఘం బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని వారు స్పష్టంచేశారు.

## నూతన వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

**గాండ్లపెంట జనవరి 1 ప్రభాతవార్త**

2026 సంవత్సరం నూతన వార్త క్యాలెండర్ను కదిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మరియు కదిరి సీనియర్ నాయకులు మాలే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వార్త పత్రిక దినదినాభివృద్ధి చెందాలని నిజాలను నిర్భయంగా బయటపెట్టే పత్రిక వార్త పత్రిక అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు పాల్గొన్నారు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ← దృశ్యం

06ATP27_06ATP27.qxd 01-01-2026 PM 10:43 Page 1



## వైఎస్ఆర్ సిపి నుంచి 15 కుటుంబాలు టీడీపీలోకి

**- ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**

అగళి, జనవరి 1 ప్రభాతవార్త



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

మండల పరిధిలోని గాయత్రి కాలనీ, తాండా గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపిలోని 15 కుటుంబాలు గురువారం మడకశిర ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్, ఎమ్మెల్యే ఎంఎస్. రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సమక్షంలో వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మారిన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ఎంపీ బీకే పార్థకు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు



ఎంపీకు బ్లూటూత్ మైక్ అందజేసిన గోపాల్ యాదవ్

సోమందేపల్లి జనవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నక్కలగుట్ట కాలనీవాసి బాలకృష్ణ అభిమాన సంఘం మండల అధ్యక్షులు, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్ నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి పెనుకొండ స్వగృహం నందు పలువురు అభిమానులతో గోపాల్ యాదవ్ ఎంపీకు బ్లూటూత్ మైక్ అందజేసి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు కొత్త సంవత్సరం సందర్భంగా కుటుంబ సభ్యులు పార్లమెంట్ ప్రజానీకం ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకున్నట్టు తెలియజేశారు గోపాల్ యాదవ్ తో పాటు యాదవ సంఘం నాయకులు అమర్నాథ్ యాదవ్, మైలార్ యాదవ్, ముత్యాలు యాదవ్, ఓబులేష్ యాదవ్, రవి యాదవ్, బోర్ గోపాల్, భక్తర్ వలె, జెసిబి మారుతి, అశ్వర్థ నారాయణ, నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి రహిత జిల్లానే లక్ష్యం

**- నిక్షయ్ మిత్రగా 10 మంది క్షయ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్**

**- సమాజ భాగస్వామ్యంతోనే క్షయ వ్యాధి నిర్మూలన**

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)జనవరి 01 ప్రభాతవార్త:



దత్తత తీసుకున్న క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలను అందజేస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లాను క్షయ వ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పెనుకొండ టీబీ యూనిట్ పరిధిలోని 10 మంది టీబీ రోగులను"నిక్షయ్ మిత్ర పథకం కింద దత్తత తీసుకుని, వారికి అవసరమైన పోషకాహార కిట్లను కలెక్టరు స్వయంగా అందజేశారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఫైరోజా బేగం పుట్టపర్తి టీబీ యూనిట్ పరిధిలోని 10 మంది రోగులను, ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి ఇద్దరు టీబీ రోగులను దత్తత తీసుకుని పోషకాహార సహాయం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీబీ రోగులకు అండగా నిలిచేలా వైద్యశాఖ ఉన్నతాధికారులు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 1,662 మంది క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. వీరిలో 1,172 మంది రోగులకు వివిధ సంస్థల సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పోషకాహార సహాయం అందుతున్నట్లు చెప్పారు.క్షయ వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధేనని, అయితే మందులతో పాటు సరైన పోషకాహారం తీసుకోవడం అత్యంత కీలకమన్నారు. టీబీరోగులు త్వరగా కోలుకోవాలంటే సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చినిక్షయ్‌మిత్రలుగా మారి పోషకాహార సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ చర్యలతో పాటుసమాజభాగస్వామ్యం ఉన్నప్పుడే టీబీ ముక్తభారత్‌లక్ష్యాన్ని సాధించగలమని, ప్రతి ఒక్కరి సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లాఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని టీబీ రోగులకు మనోధైర్యం కల్పించారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలిపిన క్లస్టర్ కో కన్వీనర్



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం జనవరి 1 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజుకు మరియు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు అమరాపురం మండలంనకు మండల క్లస్టర్ కో కన్వీనర్ టిడిపి యువ నాయకుడు కనకనపల్లి మంజు తారక్ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గౌడనకుంట విరుపాక్ష, అమరాపురం చంద్రశేఖర్ గుప్తా, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప,టిడిపి సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, మంజునాథ్, తదితరులు నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ లకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా అమరాపురం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అనధికారులు మడకశిర వెళ్లి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్రివేణి భీమన్న ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**-జనవరి 15 వరకు ఆలయంలో కొనసాగనున్న కార్యక్రమం**

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం త్రివేణి ఫర్టిలైజర్స్ యజమాని రాయల భీమన్న ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. నవంబర్ 16వ తేదీ నుండి ప్రారంభమైన నిత్యన్నదాన కార్యక్రమం ఈనెల 15 వరకు కొనసాగుతుందని ఆలయ అన్నదాన సేవా సమితి బాధ్యులు, పంచాయతీరాజ్ మడకశిర డీఈఈ మీనుగ వెంకటేశులు తెలిపారు. నున్నా బాలాజీ, ఉల్లిగడ్డల వలిసాహెబ్, మీనుగ లాలుస్వామి, మల్లికార్జున, భాస్కర్, మారుతి, కార్తీక్ తదితరులు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి బాధ్యులు మీనుగ వెంకటేశులు, తొండ్లం రాము, నాగముని, ప్రియతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**ఎమ్మెల్యే, మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ప్రజాప్రతినిధులు**



ఎమ్మెల్యే, మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

పుట్టపర్తి టౌన్, జనవరి 01, ప్రభాతవార్త

పుట్టపర్తినియోజకవర్గఎమ్మెల్యే పల్లెసింధూర రెడ్డి క్యాంపు కార్యాలయంలో 2026 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి పార్టీల కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ,ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలించి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రిని నూతన సంవత్సరం సందర్భంగా గజమాలతో సత్కరించి, శాలువాతోసన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.2025 ఏడాదిలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం సంక్షేమం ,అభివృద్ధి అమలు చేస్తూ ఎన్నో విజయాలు ప్రజలకు అందించిందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సర కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి సాధించి దేశంలో రాష్ట్ర అగ్రగామిగా నిలవాలని కోరుకున్నట్లు తెలిపారు. మాజీమంత్రి పల్లె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో వారి కుటుంబాల్లో ఆనంద వెలుగులు నూతన సంవత్సరంలో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని పేర్కొన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు,తహసిల్దార్లు పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జనసేన, బిజెపి పార్టీకార్యాలయాలలో కిక్కిరిసిన అభిమానం**

ధర్మవరంటౌన్, జనవరి1 ప్రభాతవార్త



హరీశ్ బాబుకు నూతనసంవత్సర వేడుకలు తెలుపుతున్న మున్సిపల్ కమిషనర్, డీఈలు,ఆర్ఐలు, ఏఈలు,సిబ్బంది

నూతన సంవత్సర వేడుకలను జనసేన పార్టీ, బిజెపి కార్యాలయాలలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ధర్మవరంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డికి, బిజెపి నియోజకవర్గ అధ్యక్షుడు హరీష్ బాబు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి అధికారులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో పార్టీ కార్యాలయాలు జనంతో నిండిపోయాయి.



చిలకం చేతులమీదుగా కేక్ కట్. చేయిస్తున్న తహసీల్దార్, వీఆర్వోలు, సిబ్బంది

శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన అభిమానులు, నాయకుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అనంతరం జనసే న పార్టీ కార్యాలయంలో చిలక మధుసూదన్ రెడ్డికి తహసిల్దార్,విఆర్వోలు సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి కార్యాలయంలో హరీష్ బాబుకు మున్సిపల్ కమిషనర్, డీఈలు, ఏఈలు, మెప్మా సిబ్బంది పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు కొందరు నాయకులు ఉదయమే వచ్చి గజమాలలతో చిలకంను, హరీశ్ బాబును సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలుతెలిపారు. ఈసందర్భంగా కేక్‌ను పలువురికి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ధర్మవరం, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడమర్రి మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాది మందిగా జనసేన, బిజెపిపార్టీకార్యాలయాలకు చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మద్యం సేవించిన ఆరుగురిపై కేసు

బత్తలపల్లి, జనవరి 1 ప్రభాతవార్త



బత్తలపల్లి కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. గత ఖిఏడాది జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ఎలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం అర్ధరాత్రి బత్తలపల్లి కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్లు నిర్వహించి ద్విచక్రవాహనదారులను, మద్యం ప్రియులను కూడలికి కాకుండా చర్యలు తీసుకున్నారు. ఈ పరీక్షల్లో డ్రంక్ అండ్ డ్రైవ్లో ఆరుగురు పట్టుబడ్డారు. వారి ద్విచక్రవాహనాలను స్టేషన్కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## జిల్లా వ్యవసాయ అధికారికి ఆత్మీయ సత్కారం

పుట్టపర్తి, జనవరి 01, ప్రభాతవార్త



జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్యను సత్కరిస్తున్న మల్లికార్జున

శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి జి కృష్ణయ్యకు నూతన సంవత్సర సందర్భంగా కొత్తచెరువు చెందిన గాయత్రి ఆగ్రో ట్రేడర్స్ యజమాని రమ మల్లికార్జున ఆత్మీయ సత్కారం చేశారు. గురువారం జిల్లా వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారినీ మర్యాదపూర్వకంగా కలుసుకొని శ్యాలువతో సత్కరించడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన నాగమల్లి ఓబులేష్

**-జై కిసాన్ ఫౌండేషన్ సేవలను కొనియాడిన మంత్రి**

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి జ్ఞాపిక అందిస్తున్న జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాకులు నాగమల్లి ఓబులేష్

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం, జై కిసాన్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆయన శాలువాకప్పి సన్మానించి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ జై కిసాన్ ఫౌండేషన్ రైతు కుటుంబాల సేవా కార్యక్రమాలను కొనియాడారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి రైతు దంపతులను, రైతులను, శాస్త్రవేత్తలు, జర్నలిస్టులు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధకశాఖలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని, రైతు ఔనత్యంపై వ్యాసరచన చేసి విజేతలుగా నిలిచిన వారికి పురస్కారాలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. కొత్త సంవత్సరంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ మంత్రి జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, రైతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విషపు గుళికలు మింగి రైతు ఆత్మహత్య

వజ్రకరూరు, జనవరి 1 ప్రభాతవార్త



మృతుడు వెంకటేష్ నాయక్

మండలంలోని ఎన్ ఎన్ పీ తండా గ్రామానికి చెందిన రైతు వెంకటేష్ నాయక్ (55) విషపు గుళికలు మింగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడు భార్య ప్రమీల పోలీస్ ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు వెండి ఎకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ వాయిదాల పద్ధతిలో ట్రాక్టర్ను తెచ్చుకొని జీవం సాగిస్తున్నాడు. ఈ సంవత్సరం అతని కి ఉన్న రెండు ఎకరాలతో పాటు మరో 10 ఎకరాలను కౌలుకు చేసి కంది పంటను సాగు చేశాడు. పంట దిగుబడులు లేక పెట్టుబడులు కూడా గిట్టలేదు. దీనికి తోడు ట్రాక్టర్ కు వాయిదాలు చెల్లించాలేని స్థితికి చేరుకున్నాడు. ఈ విషయంపై కుమారుడు, భార్య గొడవపడ్డారు. బుధవారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఇంటిలో కంది వేసే విషపు గుళికలను మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన భార్య కుమారుడు చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులుమృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

రొళ్ల జనవరి 1 ప్రభాతవార్త:



నాయకులను సన్మానించిన కార్యాలయ సిబ్బంది

మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరువుకున్నారు. సింగల్ విండో ప్రెసిడెంట్ దాసిరెడ్డి డైరెక్టర్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,ఏపీ ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ, మండల కన్వీనర్ ఈరన్న, మాజీ ఎంపీపీ కృష్ణప్ప హాజరయ్యారు. సందర్భంగా వారు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారిని కార్యాలయ సిబ్బంది శాలువ కప్పి పూలహారంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఈవో హనుమంతరాయప్ప, నాయకులు నాగేంద్ర తిప్పేస్వామి ,ఆఫీస్ స్టాఫ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో కొత్త సంవత్సరం సంబరాలు

ధర్మవరం రూరల్ జనవరి 1 ప్రభాతవార్త



డిఈ శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ అధికారులు

ధర్మవరం విద్యుత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం జరువుకున్నారు. స్థానిక ట్రాన్స్కో ఏడీ నరసింహారెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా ట్రాన్స్కో డి ఈ శివరాములను కలిసి పూలమాలలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు నాగభూషణం, కొండారెడ్డి, జానకి రామయ్య, ఎల్ఐ ఆనంద్, అశోక్, అంజి పాల్గొన్నారు.

## కణేకల్లులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు

కణేకల్లు జనవరి 1 ప్రభాతవార్త :



కణేకల్లులో నూతన సంవత్సర వేడుకలను వైఎస్ఆర్సిపి శ్రేణులు గురువారం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి మెట్టు గోవిందరెడ్డి నివాసానికి వెళ్లి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పుష్ప గుచ్చాలు అందజేసే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ .బ్రహ్మానందరెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారన్న, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హల్లి నాగరాజు,వేమన, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు,నాయకులు ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, మక్బుల్, అజ్మతుల్లా, ముత్తు, ఉడేగోళం లాలు స్వామి తదితరులు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి రాయదుర్గంకు బయలుదేరారు. అక్కడ రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ మెట్టు గోవింద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాద రహిత జిల్లాయే లక్ష్యం

**ప్రారంభమైన రహదారి భద్రత మాసోత్సవాలు**

**జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్**



రహదారి భద్రత బ్యానర్ ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్), జనవరి 1, ప్రభాతవార్త

ప్రమాద రహిత శ్రీసత్యసాయిజిల్లానే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా రవాణా అధికారులతో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన కరపత్రాలు, అవగాహన బ్యానర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను జిల్లాలో నేటి నుంచి 31 వరకు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ప్రజలకు, వాహనదారులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. అలాగే కార్లు నడిపే వారు విధిగా సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. రహదారి సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడంతోనే ప్రమాదాలను తగ్గించి శ్రీ సత్య సాయి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతకే కాకుండా ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఎన్.ఎన్. కరుణసాగర్ రెడ్డి, కదిరి ప్రాంతీయ రవాణా అధికారి జె.శ్రీనివాసులు, మోటార్ వాహనాల తనిఖీ అధికారి డీఎస్ఎం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో చెర్లోపల్లిలో యువకుల ఘర్షణ

**- ఒకరికి తీవ్ర గాయాలు**

రామగిరి, జనవరి 1 ప్రభాతవార్త



చెర్లోపల్లిలో జరిగిన సంఘటనపై విచారిస్తున్న సిఐ శ్రీధర్

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో బుధవారం రాత్రి మద్యం మత్తులో యువకులు ఒకరికొకరు దాడులు చేసుకున్నారు. దీంతో ఒకరు తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. నూతన సంవత్సరం సందర్భంగా గ్రామానికి చెందిన లోచరణ్, నరేంద్ర, బాలు ముగ్గురు యువకులు ప్రాథమిక పాఠశాల సమీపంలో చలిమంట వేసుకుని ఉన్నారు. అదే సమయంలో వెంకటాపురం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మద్యం మత్తులో గ్రామంలోకి వెళ్లారు. తిరిగి వస్తూ చలిమంట వద్ద ఉన్న ముగ్గురు యువకులతో గొడవ పడ్డారు. వెంకటాపురంకు చెందిన నాని, మను, మధులు గొడవ పడ్డారు. అదే సమయంలో భజన మ ఉగించుకుని ఇంటికి వెళ్తున్న సుబ్బమ్మ ఎందుకు గొడవ పడతారనిన సర్దిచెప్పబోయిన ఆమెను కూడా పక్కకు తోసివేసి ఆమెపై దాడికి పాల్పడగా ఆ యువకులు తీవ్రంగా ప్రతిఘటించడంతో వారు దూసణలతో వెళ్లిపోయారు. అయితే వారు తిరిగి గంట తర్వాత కర్రలు చేతపట్టుకుని వచ్చి దళిత కాలనీలోని ఇళ్ల తలుపులు తడుతూ వెళ్లారు. అయితే అప్పుడే గొడవ పడ్డ లోచరణ్, బాలు, నరేపంద్రలు తలుపులు తట్టడంతో వారు తలుపులు తీశారు. లోచరణ్‌పై దాడి చేశారు. వెవంటనే వారు కూడా వీరిపై తిరిగి దాడి చేయడంతో నాని అనే యువకుని తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. మహిళలు తిరగబడటంతో వారు తీవ్రంగా గాయపడిన నానిని తీసుకెళ్లిపోయారు. నాని తలకు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితిలో ఉన్నారని, అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సంఘటన విషయమై రామగిరి సిఐ శ్రీధర్, ఎస్ఐ ప్రదీప్‌రాజులు చెర్లోపల్లి గ్రామానికి వెళ్లి జరిగిన సంఘటనపై విచారణ చేశారు. దీనిపై కేసులు నమోదు చేయనున్నట్లు సీఐ తెలిపారు.

## నూతన సంవత్సర సందర్భంగా మండల కన్వీనర్ ను సన్మానించిన టిడిపి నాయకులు

గుమ్మఘట్ట జనవరి 01 ప్రభాతవార్త



నూతన సంవత్సరం సందర్భంగా సన్మానిస్తున్న టిడిపి నాయకులు

నూతన సంవత్సరం 2026 శుభ సందర్భంగా పట్టణం లోని రోడ్లు మరియు భవనాల విశ్రాంతి భవనము లో ఏర్పాటు చేయబడిన కార్యక్రమమునకు విచ్చేసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కు మండల కన్వీనర్ కాలువ సన్నన్న మరియు మండల టిడిపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు గురువారం మండల వ్యాప్తంగా కార్యకర్తలు నాయకులు అభిమానులు కూటమి నాయకులందరూ కలిసి నూతన సంవత్సరం సందర్భంగా మండల కన్వీనర్ కాలవ సన్నన్న ను టిడిపి నాయకుడు నాగరాజు ను మండల టిడిపి నాయకులు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలవ సన్నన్న కెపి దొడ్డి నాగరాజు ,గోనభావి వడ్డే దురుగేష్,బేలోడు సంజీవ,రాజు, పాపారాయుడు,పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప**

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణ శివారు రాములమ్మ గుడి సమీపంలోగల హనుమాన్ నగర్‌లో గురువారం 2026 నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు ఘనంగా జరుగగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లత్తవరం మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను మంత్రి కట్‌చేసి అందరికీ శుభాకాంక్షలు తెలుపగా మాజీ సర్పంచ్ ఇతర నాయకులు ఆయన్ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడేకల్లు గ్రామానికి చెందిన బోదపాటి జశ్వంత్ అనే యువకుడు తాను గీసిన మంత్రి చిత్రపటాన్ని మంత్రి పయ్యావుల కేశవ్‌కు అందించగా యువకున్ని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొర్రపాటి మల్లికార్జున, మఠం గంగాధర, గోనుగుంట్ల భాస్కర్, వంకలపాటి మోహన్, బన్నెల రామకోటి, లత్తవరం, లత్తవరంతండా గ్రామాలకుచెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



తాను గీసిన మంత్రి చిత్రపటాన్ని అందిస్తున్న యువకుడు జశ్వంత్, చిత్రంలో మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

09ATP27_09ATP27.qxd 01-01-2026 PM 10:43 Page 1



## ఘనంగా అయ్యప్పస్వామి రథోత్సవం..పడిపూజ

అగళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



అయ్యప్పస్వామి రథాన్ని లాగుతున్న స్వాములు

అయ్యవ్పస్వామి రథోత్సవం, పడి పూజ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు 41 రోజుల పాటు దీక్ష అనంతరం స్వామి దర్శనానికి బయల్దేరే ముందు అయ్యప్పస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి మూల విరాట్‌ను అభిషేకాలు చేసి అనంతరం రంగురంగు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అగళి పురవీధున్ని మామిడి అరటి గెలలతో అలంకరించి స్వామిరి ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా మాల దారులపై బిందెలతో నీళ్ల వేశారు. అయ్యప్పస్వామిపై కీర్తనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఊరేపగింపు అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పడి పూజ సందర్భంగా రాత్రి 7 గంటల నుంచి 12 గంటల వరకు అయ్యప్పస్వామిపై భజన చేశారు. అభిషేకాలు, మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను వితరణ చేశారు. 18 మెట్లను అరటి గెలలతో అలంకరించి 18 మెట్లపై కర్పూరాలు వెలిగించారు.

## రాఘవేంద్ర స్వామి మఠంలో నూతన సంవత్సర ప్రత్యేక పూజలు

### శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న భక్తులు



శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో నూతన సంవత్సర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం జనవరి 1 ప్రభాతవార్త

పట్టణంలోని దొడగట్ట రోడ్ లో శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఇటీవల నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ గురు రాఘవేంద్ర స్వామి బృందావనాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం వేదపారాయణలు, భజనలు, ఆరాధనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలు, శాంతి, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు భక్తులు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం మఠం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మఠం కమిటీ సభ్యులు ఏర్పాట్లను చక్కగా నిర్వహించారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

బత్తలపల్లి, జనవరి1 ప్రభాతవార్త



కొత్త సంవత్సరం ప్రారంభం రోజే గురువారం భక్తులు ఆయా గ్రామాలలోని దేవాలయాలకు వెళ్లి పూజా. కార్యక్రమాలలో మునిగిపోయారు. గురువారం ఉదయమే స్నానాలు చేసి భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులను దర్శించారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శ్రీలలితా త్రిపుర సుందరీ సమేతా ఓంకారేశ్వరుని, శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త సంవత్సరంలో అంతా శుభాలు జరగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మండలంలోని పోట్లమర్రి ఆంజనేయస్వామి. శివాలయం, ఈదుల ముషూరు శివాలయం. ఆంజనేయస్వామి, గంటాపురం అప్పస్వామి. కాటికోటేశ్వరుని క్షేత్రం. సంఘమేశ్వర క్షేత్రం. దంపెట్ల చెన్నకేశవాలయం, డి.చెర్లోపల్లి సిద్దేశ్వరాలయం, జ్వాలాపురం లక్ష్మినరసింహ దేవాలయం, రామాపురం, మాల్యవంతం వీరనారాయణస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బత్తలపల్లి, రామాపురంలోని షిర్డీసాయి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు అందజేశారు. ఆయా దేవాలయాలలో తెల్లవారుజామున 4 గంటలకే స్వామి వారికి అభిషేకం, అలంకార సేవ, వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.

## సంధారాఘవ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ధర్మవరంటౌన్, జనవరి1 ప్రభాతవార్త



సంధా రాఘవాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్న నాటి మిత్రులు

నూతన సంవత్సర వేడుకలను చేనేత ప్రముఖులు టిడిపి నాయకులు సంధారాఘవ కార్యాలయంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ధర్మవరంలో సంధారాఘవ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి ,స్నేహితులు, శ్రేయోభిలాషులు, చేనేత నాయకులు, టిడిపికార్యకర్తలు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంపీపీ మంజుల తల్లి మారెక్క కన్నుమూత

బ్రహ్మసముద్రం జనవరి 1 ప్రభాతవార్త



మారెక్క ఫైల్ ఫోటో

మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మాజీజెడ్పిటిసి గంగప్ప మాతృమూర్తి మారెక్క(100) వయోభారంతో గురువారం కన్నుమూశారు. మాజీ ఎంపీపీ మంజుల అమ్మమ్మ మారె క్కవంద సంవత్సరాల నిండుజీవితాన్ని గడిపిన ఆమె,గ్రామస్తు లందరితో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఆమె మృతి విషయం తెలియగానే గ్రామస్తులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో గంగప్ప గారి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు శతాధిక వృద్ధురాలైన మారెక్క మృతి పట్ల మండలంలోని పలువురు రాజకీయ ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

గుత్తి, జనవరి 1 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారం అవార్డు గ్రహీత ఉప్పర శివానికి గురువారం సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. షాట్ పుట్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఆమె ఎంపికయింది. ఇప్పటిదాకా ఆమె 14 పతకాలను సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జరగబోయే ఒలింపిక్స్ క్రీడల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి, బందార్లపల్లి, ముప్పాల గుత్తి, జక్కలచెరువు గ్రామాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

డి.హిరెహాళ్ జనవరి 1 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వార్త నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, కార్యదర్శి ఎన్.టి. సిద్ధప్ప, కోశాధికారి బండి చంద్రశేఖర్, సభ్యులు, లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు నాగరాజు, సభ్యులు బండి గొల్ల నాగరాజు, ఆంజనేయులు, దేవేంద్రప్ప తదితరులతో కలిసి క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరానికి సంబంధించి వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్ ను నా చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషకర మైనా విషయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అందులో నూతన సంవత్సరానికి సంబంధించిన మొదటి క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషకరమని, వార్త యాజమాన్యం కు, సిబ్బందికి వార్త సంస్థలో పనిచేస్తున్న విలేకరులకు, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేఖరి తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు సిద్దలింగప్ప, అజయ్ టైలర్ రఘు, తిప్పే స్వామి, హనుమంతు, వెంకటేశులు, ముద్దుల రామాంజి, మిత్రులు సివిల్ స్పలై ఉద్యోగి గొల్ల కుమార్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, ఫైగేరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

### నూతన సంవత్సరం వేళ కూడా అబాగ్యులను ఆదుకొనేందుకు ముందుకొచ్చిన బద్దే నాయక్

### నిరుపేద కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేత

శెట్టూరు, జనవరి 01 ప్రభాతవార్త



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

నూతన సంవత్సరం వేళ వేడుకలకు దూరంగా, కష్టాల్లో ఉన్న ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకుని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తన ఉదారతను చాటుకున్నారు. మండలపరిధిలోని కనుకూరు గ్రామానికి చెందిన పూజారి నాగేష్ (36) గత ఆరు నెలలుగా కాలేయ వ్యాధితో పోరాడుతూ ఆదివారం కన్నుమూశారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న నాగేష్ మరణంతో ఆయన భార్య మరియు నలుగురు కుమార్తెలు వీధిన పడ్డారు. పెద్ద కుమార్తె అనిత ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. తండ్రి మరణంతో ఆ పిల్లల చదువు, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

### చదువుల కోసం రూ. 50 వేల ఆర్థిక సాయం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

ఈ విషాద వార్త తెలుసుకున్న బద్దే నాయక్ తక్షణమే స్పందించి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబానికి రూ. 50,000/ (యాభై వేల రూపాయల) ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఆ కుమార్తెల చదువులకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో నూతన సంవత్సరం వేళ అబాగ్యులను ఆదుకొనేందుకు శెట్టూరు మండలం మాకొడికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, శ్రీనివాసులు చేతుల మీదుగా ఈ నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సామాజిక సేవలపట్ల ప్రశంసల జల్లు కొత్త ఏడాది వేళ ఆడంబరాలకు పోకుండా, ఆపదలో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకున్న బద్దే నాయక్ నుగ్రామస్తులు మరియు మండల ప్రజలు అభినందిస్తున్నారు. "నిజమైన సేవకుడికి ఉండాల్సిన లక్షణం ఇదే" అంటూ ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ వాహబ్, తిప్పేస్వామి,సాయినాథ్, రాము,మహేష్, ఓబులేష్, అజయ్ తో పాటు ఉపాధ్యాయులు రమేష్, గురుస్వామి మరియు గ్రామ సర్పంచ్ కావేరి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కార్యాలయ సిబ్బంది

బ్రహ్మ సముద్రం జనవరి 1 ప్రభాతవార్త



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని గొంచిరెడ్డి పల్లి గ్రామమునందు ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏవో రవి టైపిస్ట్ సుధాకర్ జూనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆశా వర్కర్ కు ఎమ్మెల్యే ద్వారా నియామక పత్రం అందజేత

అమరాపురం జనవరి 1 ప్రభాతవార్త



ఆశ వర్కర్‌కు ఎమ్మెల్యే ద్వారా కాపీ అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని హాలుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని చిట్టినడుకు గ్రామం నందు ఆశ వర్కర్ పోస్టు ఖాళీగా ఉండడంతో నూతన ఆశ వర్కర్ గా శివమ్మ అనే మహిళకు నియామక పత్రాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గురువారం అందజేశారు. గతంలో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్ అనారోగ్యంతో మృతి చెందడంతో నూతన ఆశ వర్కర్ గా శివమ్మను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరుల సమక్షంలో నియమక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, వీరపసముద్రం మంజునాథ్, మాజీ టిడిపి పంచాయతీ కన్వీనర్ చెన్న బసప్ప, వివేక్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలసి శుభాకాంక్షలు తెలిపిన.. బండి

డి. హిరెహాళ్ జనవరి1 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కాలవకు శుభాకాంక్షలు తెలిపిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వం విప్ కాలవ శ్రీనివాసులును రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప కలుసుకొని ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో ఏర్పాటుచేసిన 2026 నూతన సంవత్సర వేడుకల్లో ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఇతర సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను సన్మానించి శుభాభినందనలు చెప్పారు. ఈ కొత్త సంవత్సరంలో మీకు మీ కుటుంబ సభ్యులకు అన్ని శుభాలే జరగాలని, రాయదుర్గం ప్రజలకు, రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందిస్తూ సుపరిపాలన అందించాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులతోపాటు సభ్యులు కోరారు. ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్ధలింగప్ప, తిప్పే స్వామి, చంద్ర, ఎర్రిస్వామి, హనుమంతు, మిత్రులు పైగేరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, చిదానందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా 2026వ నూతన సంవత్సర వేడుకలు..

మడకశిర టౌన్ జనవరి 1 ప్రభాతవార్త



ఎమ్మెల్యే రాజుకు నూతన సంవత్సర వేడుకలలో శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, ప్రజలు, మహిళలు



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, ప్రజలు, మహిళలు

నూతన సంవత్సర వేడుకలను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో టిటిడి బోర్డు మెంబర్, జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రజలు, కార్యకర్తలతో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, మహిళలు అందరూ కలిసి కేక్‌లను కట్ చేసి ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు నియోజకవర్గ ప్రజలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ లునియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. ఐదు మండలాల. జెడ్పిటిసిలు.సర్పంచులు. కౌన్సిలర్లు. అధికారులు. నాయకులు వివిధ శాఖల కార్యకర్తలు మహిళలు.యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకలు

అమరాపురం జనవరి1 ప్రభాతవార్త



జన్మదిన వేడుకలు దృశ్యం

మడకశిర నియోజకవర్గ వక్కలిగ సంఘం అధ్యక్షుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రోళ్ళ జడ్పిటిసి బి. అనంతరాజు జన్మదిన వేడుకలను అభిమానులు,వక్కలిగా సంఘం నాయకులు, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొని శ్రీ సాయి విద్యాని కేతన్ పాఠశాల ఆవరణంలో గురువారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉగ్రప్ప, వక్కలిగా సంఘం డైరెక్టర్ రామిలింగప్ప, సీనియర్ నాయకులు గాలి దానే గౌడ్ , ఎంపీటీసీలు అమరాపురం నాగభూషణ్, మద్దనకుంట హనుమంతరాయ, వలస సర్పంచ్ జితేంద్ర,, నాగేంద్రప్ప,యువ నాయకుడు మల్లికార్జున, సిద్దేశ్వర, నిద్ర గట్ట ఈరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంచి జడ్పిటిసిఅనంతరాజు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఆయన ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పాటు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం రోళ్ళ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అనంతరాజు జన్మదిన వేడుకలకు తరలి వెళ్లారు.

## ఉరవకొండలో స్వామి వివేకానందుని విగ్రహ ప్రతిష్టకు సహకరించండి

### -మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరిన వివిధ సంస్థల ప్రతినిధులు

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ సంస్థల ప్రతినిధులు

ఉరవకొండ పట్టణంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, హిందూ యోగి స్వామి వివేకానందుని విగ్రహం ఏర్పాటుకు నహకరించాలని పట్టణంలోని వివిధ సంస్థలు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను విన్నవించారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో గురువారం మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి పూలమాలతో సన్మానించి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. దీంతో మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ ప్రతినిధి తాటికొండ వెంకట్, గీతా ప్రచారక్ దివాకర్, లయన్స్‌క్లబ్ ప్రతినిధి టి.గణేష్‌బాబు, యోగ గురువులు చంద్రశేఖర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుభాకాంక్షల కార్యక్రమం

కణేకల్ జనవరి1 ప్రభాతవార్త



మంత్రి పయ్యావుల కేశవ్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కణేకల్ టీడీపీ నాయకులు.

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గ ప్రభుత్వ విప్,రాయదుర్గం శాసనసభ్యులు కలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కణేకల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్‌ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా పార్టీబలోపేతానికి పయ్యావుల కేశవ్ చేస్తున్న సేవలను నాయకులు ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆర్థిక మంత్రిగా ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో మరింత ప్రజాసేవకు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కణేకల్ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి , మాజీ మండల అధ్యక్షులు లాలెప్ప , సుదర్శన్ , రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనందరాజులు , ఆది, బసవరాజు , కనేకల్ చెరువు ప్రెసిడెంట్ బీ.టి. రమేష్ , శరబన గౌడ్ , మార్కెట్ యర్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, వెంకటేష్ చౌదరి గ, జైరామ్ చౌదరి, వరుణ్ , మాబు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ శుభాకాంక్షల కార్యక్రమం కణేకల్ మండలంలో తెలుగుదేశం పార్టీ ఐక్యతకు, నాయకుల సమన్వయానికి నిదర్శనంగా నిలిచిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

## యుటీఎఫ్ క్యాలెండర్, డైరీను ఆవిష్కరించిన మంత్రి పయ్యావుల కేశవ్

### -నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యుటీఎఫ్ నాయకులు

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



యుటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీను ఆవిష్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపీ యుటీఎఫ్) 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ఆవిష్కరించారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో యుటీఎఫ్ నాయకులు మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, జిల్లా కార్యదర్శి సంజీవకుమార్, ఆడిట్ మెంబర్ శేఖర్, నాయకులు బండయ్య, ప్రసన్నకుమార్, రఘు, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, ఉమాపతి, శ్రీనివాసగుప్త, శివ, రాజశేఖర్, ఇస్లాంభాష, ఎర్రిస్వామి, చంద్రమోహన్, దాదావలి, రామచంద్ర, శ్రీనివాసులు, మల్లికార్జున, పోతప్ప, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన మంత్రి

### -ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 1 ప్రభాతవార్త



తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆవిష్కరించారు. మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలోని తన స్వగృహంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి క్యాలెండర్, డైరీను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎయుఎస్ నాయకులు ఎం.మృత్యుంజయ, కె.దావుద్, అన్నం గోపాల్, సి.రవీంద్రనాథ్, బి.గిరీశం, ఎం.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు



మాజీ ఎంపీ గోరంట్ల మాదన్ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నేతలు , మాజీ మండల కన్వీనర్ బయపరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నేతలు

బత్తలపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

2026 నూతన సంవత్సర వేడుకలు బత్తలపల్లి మండలంలో అంబరాన్నంటేలా ప్రజలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి వరకు యువకులు బత్తలపల్లి కూడలిలో కేరింతలు కొడుతూ కలియతిరిగారు. గురువారం ఉదయం పలు వీధులలో చిన్నారులు ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. తమ సహచరులకు, నేస్తాలకు, బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ మిఠాయిలు



పోలీస్ స్టేషన్లో సిబ్బందితో కలిసి సంబరాలు చేసుకుంటున్న ఎస్ఐ సోమశేఖర్ , బత్తలపల్లి కూడలిలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్

పందుకున్నారు.ఖీ మండలంలోని పలు గ్రామాలలో ఆయా ఇండ్ల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు రంగు ముగ్గులను వేశారు. నూతన సంవత్సర సందర్భంగా పలు ఆలయాలకు భక్తులు తరలివెళ్ళారు. చిన్నారులు మిఠాయిలు చేతబట్టుకుని ఇంటింటికీ వెళ్ళి శుభాకాంక్షలు తెలియజేశారు. అప్పరాచెరువు గ్రామ పంచాయతీలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గుమ్మల్లకుంటకు చేరుకుని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి దంపతులచే కేక్కట్ చేయించి వేడుకలు నిర్వహించుకున్నారు.. బత్తలపల్లిలో మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డిని పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కిందస్థాయి ఉద్యోగులు, కార్యకర్తలు ఈ సందర్భంగా అదికారులకు, నాయకులకు పుష్పగుచ్చాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రులు మల్లాగుండ్ల శంకరనారాయణ, సాకే శైలజానాథ్, మాజీ ఎంపీ గోరంట్ల మాధవకు శుభాకాంక్షలు తెలపడానికి నాయకులు తరలివెళ్ళారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ నరసింహనాయుడు. పోలీస్ స్టేషన్లో సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్లతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులకు కిందిస్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపిన తరువాత ధర్మవరం వెళ్ళి ఉన్నత స్థాయి అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు దీంతో ఈ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో పాటు వైఎస్ ఆర్ సి పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్కుమార్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, నాయకులు కప్పల నాగన్న, ఈడిగ కాశప్ప, సంద్ర రామకృష్ణ గంటాపురం సాంబ, అప్పస్వామి, మండల నరసింహులు, వెంకటరాముడు, బీదాల ప్రతాపడ్డి, అక్కిం దామోదర్, బోయ సాంబ, నరసప్ప, నాగరాజు. గవ్వల రమేష్, చర్మాల సురేష్, మహేష్లతో పాటు ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

